






# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక








సంపుటి :03 సంచిక:337 పేజీలు :04 ధర :03/- శనివారం 30 నవంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974


# టి ఎస్ పి ఎస్ సి ని ముట్టడిస్తాం

తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డా రాజ్ కుమార్ గ్రాడ్యుయేట్స్ కి అన్యాయం చేస్తున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడించబోతున్నామని తెలిపారు.

టి ఎస్ పి ఎస్ సి ఒకే రోజున రెండు ఉద్యోగ పరీక్షలు నిర్వహిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాడ్యుయేట్స్ హక్కులను కాల రాస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని వినతి పత్రం ఇచ్చిన కూడా నిమ్మకి నిరెత్తకుండా మొద్దు నిద్ర వీడని టి ఎస్ పి ఎస్ చైర్మన్

గ్రూప్ 2 తేదీ మార్చుకుంటే టి ఎస్ పి ఎస్ సి ముట్టడిస్తామని తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోర్స్ ఫౌండర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిసెంబర్ 15,16 టి ఎస్ పి ఎస్ సి వారు గ్రూప్ 2 ఉద్యోగాలకొరకు పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు మరియు అదే రోజు డిసెంబర్ 16 న కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోదేశవ్యాప్తంగా రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నారు.

రెండింటికి ఒకే రకమైన అర్హత ఉండి రెండింటి లో కూడా అప్లై చేసిన వారు సుమారు 6500మంది రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఉన్నారు.

రెండు ఒకేరోజు ఉండడం మూలంగా కేంద్ర ప్రభుత్వ పరీక్ష దేశ వ్యాప్తంగా ఉన్న నేపథ్యంలో మన రాష్ట్ర ఆధ్వర్యంలో నిర్వహించిటి ఎస్ పి ఎస్ సి పరీక్షని వాయిదా వేయాలని టి ఎస్ పి ఎస్ సిచైర్మన్ కి అభ్యర్థులు వినతి పత్రం ఇచ్చినప్పటికి అభ్యర్థుల హక్కులను కాలరాస్తూ ఇంకా ఎటువంటి నిర్ణయం తీస్కోకుండా కాలయాపన చేస్తున్న టి ఎస్ పి ఎస్ సి చైర్మన్ పై తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ వ్యవస్థపాక అధ్యక్షులు డా బండారి రాజకుమార్ నిప్పులు చేరిగారు.

గ్రాడ్యుయేట్స్ కి అన్యాయం జరిగితే సహించే సమస్యే లేదని, ఈ విషయం పై టి ఎస్ పి ఎస్ సి చైర్మన్ తక్షణమే స్పందించి పరీక్ష వాయిదా వెయ్యాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా గ్రాడ్యుయేట్ అందరూ చలో హైదరాబాద్ నిర్వహించి టి ఎస్ పి ఎస్ సి ని ముట్టడిస్తామని డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారు



హెచ్చరించారు,అవసరం అయితే గ్రాడ్యుయేట్స్ పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తాం అని కూడా తెలియ చేశారు.

నిరుద్యోగుల సహకారం తో గెలిచి ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు వెంటనే జోక్యం చేసుకొని టి ఎస్ పి ఎస్ సి అధికారుల తప్పిదాలని గుర్తించి గ్రాడ్యుయేట్స్ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదల మరియు వారి భవిష్యత్తు దృష్ట్యా డిసెంబర్ 16న జరిగే పరీక్ష వాయిదా కి అధికారుల ని అదేశించాలని కోరారు.

అక్టోబర్ లో ఇవ్వవలసిన గ్రూప్ 1 నోటిఫికేషన్ కూడా ఇంకా విడుదల చేయని ప్రభుత్వ నిర్లక్ష్యం పై డా బండారి రాజ్ కుమార్ దుయ్య బట్టారు

# రామకృష్ణ రెడ్డి సార్ కు ఘనంగా వీడ్కోలు





**హనుమకొండ జోర్దార్ విలేఖరి**

భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గోలి రామకృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొంత ప్రభాకర్ అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు అధికారులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన వృత్తి జీవితంలో చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక చక్రం నిలబడాలంటే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. వారు బోధన ద్వారా విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద గలుగుతారని తెలిపారు. నేడు రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అయితే పిఆర్టియు సంఘం పక్షాన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులు తమకు రావలసిన ప్రయోజనాలను రాబట్టుకోవాలంటే ఉపాధ్యాయ లోకం ఐక్యమై తమ బలాన్ని ప్రదర్శించాలని , ఎన్నికలు అందుకు మంచి వేదిక కాగలదని సూచించారు. ఉపాధ్యాయులంతా తనకు అండగా నిలిస్తే వారి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. సన్మాన గ్రహీత గోలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తాను నిరుపేద కుటుంబం నుండి క్రమశిక్షణతో ఎదిగి వృత్తి జీవితాన్ని ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి చేసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ,ఎంఈఓ వెంకటేశ్వర రావు ,ఎంఎన్ఓ సునీత రాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోలు మౌనిక , మాజీ జెడ్పిటిసి వంగా రవీందర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి ,రిటైర్డ్ లెక్చరర్ కల్లూరి సోమిరెడ్డి ,సోషల్ ఫోరం జిల్లా కార్యదర్శి సతీష్ ప్రకాష్ మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తౌటం సంతోష్ ,శ్రీనివాస రెడ్డి, రవీందర్, అశోక్ కుమార్ బిక్షపతి ,కొమురయ్య, ప్రసాద్ తో పాటు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలలో సౌజన్య ప్రతిభ.

**భూపాల్ పల్లి ప్రతినిధి.**

భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగు పల్లె పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న చిర్ర సౌజన్య మహా ముత్తారం మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాల విభాగంలో ప్రథమ బహుమతి అందుకొని జిల్లా స్థాయికి ఎంపికైందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ తెలిపారు. సౌజన్య జిల్లా సాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల




పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి ఉపాధ్యాయులు అనిల్ నాయక్ సకరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ యాదగిరి సుధాకర్ రెడ్డి, వెంకటేష్ ,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

**(జోర్దార్ ప్రతినిధి హనుమకొండ)**

సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని వింజమూరి గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వింజమూరి గణేష్ మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని



అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాల యలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియయాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి.

**ఎన్నికల హామీల అమలుకై**

**ఉద్యమాలే శరణ్యం**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ**

**సభ్యురాలు వంగల రాగసుధ**

**నర్సంపేట జోర్దార్ ప్రతినిధి**

ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ పిలుపునిచ్చారు.

శుక్రవారం రోజు ఎంసిపిఐ(యు) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కుక్కల యాకన్న అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఓట్లు సీట్లు అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి



ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలని కోరారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజం తోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆ దిశలో కార్మిక కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కుల,మత ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంతవరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెజ్జంకి రాజేష్,పుట్టపాక సునీత, బండారి లావణ్య,ఈర్ల అనుష, ప్రమీల,దేవమ్మ,సతీష్,జ్యోతి,పుష్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు గుర్రపు బగ్గీపై ఊరేగింపు

**గురుభక్తిని చాటిన శిష్య బృందం**

(హనుమకొండ జోర్దర్ రాజేష్ ప్రతినిధి)





శిష్యుల అభిమానం తమకు పాఠాలు చెప్పిన గురువుపై పూలవానై కురిసింది. తమకు పీజీలో పాఠాలు చెప్పిన, ఎంఫిల్, పీహెచ్‌డీ లో గైడ్ చేసిన ప్రొఫెసర్ ను ఉద్యోగ విరమణ సందర్భంగా వినూత్న రీతిలో వీడ్కోలు పలికారు. గుర్రపు బగ్గ ఊరేగించి గురుభక్తి చాటుకున్నారు. కాకతీయ యూనివర్శిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్ రిటైర్మెంట్ సందర్భంగా శుక్రవారం ఈ సన్నివేశం చోటుచేసుకుంది. ప్రొఫెసర్ శ్రీనివాస్ విద్యార్థులతో పాటు యూనివర్శిటీలోని తోటి అధ్యాపకులతో ఆప్యాయంగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీనివాస్, లక్ష్మీప్రసన్న దంపతులను ఆయన శిష్యులు గుర్రపు బగ్గీపై యూనివర్సిటీ లో ఊరేగించారు. అడుగడుగునా వారిపై పూల వర్షం కురిపించారు. విద్యార్థులు అడి పాడారు.

1991లో సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వీధుల్లో చేరిన శ్రీనివాస్ అసోసియేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా పని చేశారు. యూనివర్శిటీ ఎగ్జామినేషన్ అడిషనల్ కంట్రోలర్ గా, ఎన్ ఎస్ఎస్ యూనివర్శిటీ కోఆర్డినేటర్ గా, ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ గా, సోషియాలజీ విభాగం హెడ్ గా, బీఓఎస్ గా పని చేశారు. ఇదే సోషియాలజీ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రొఫెసర్ రమేష్ వైస్ చాన్స్ లర్ గా పని చేసినప్పటికీ చివరలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొని, ఎలాంటి సన్మానాలు, సత్కారాలు లేకుండానే పదవీచ్యులయ్యారు. ప్రస్తుతం విజిలెన్స్ ఎంక్వైరీ ఎదుర్కొంటున్నారు. ఒకే డిపార్ట్మెంట్ కు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు భిన్నమైన పద్ధతుల్లో పదవీవిరమణ పొందడం యూనివర్సిటీ లో చర్చనీయాంశంగా మారింది.

# చిన్న కోమటి పల్లిల ఘనంగా సీమంతాలు

(ఇల్లంతకుంట జోర్దార్ విలేకరి)





ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సీమంతాలు అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి తెలిపారు .శుక్రవారం ఇల్లంతకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో 9 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు ఒక బాలునికి అన్నప్రాస నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో పుల్లయ్య మాట్లాడుతూ మహిళా సంక్షేమ కార్యక్రమాలను అందరి దృష్టికి తీసుకొని వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్ కార్యదర్శి సంజయ్ కుమార్. అంగన్వాడి టీచర్ స్వరూప హెల్త్ సూపర్వైజర్లు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు

# యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి.

**వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్**

నర్సంపేట జోర్ధార్ ప్రతినిధి



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలని వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ కోరారు.

నర్సంపేట పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల యందు విద్యార్థులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించరూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యలో అనేక మార్పులు తీసుకొచ్చి, పేద విద్యార్థులు చదువుకు దూరం చేసే కుట్ర చేస్తున్నారని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠశాల విద్యా విధానాన్ని పూర్తిగా కార్పొరేట్ మయం చేయాలని కుట్రలో భాగంగానే ప్రస్తుతం ఉన్న విద్యా విధానం మార్పు,అభివృద్ధి ముందుకు ఎలా పోతుందని మండిపడ్డారు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి విద్యలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడంలో పాలకవర్గాల కుట్రలో భాగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాలు విద్యారంగంపై దృష్టి పెట్టకపోవడం వలన ఇప్పటికీ విద్యారంగం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో వస్తున్న మార్పులపై అందరికీ సమాన విద్య అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం వస్తున్న మార్పులపై సమగ్రంగా చర్చించడం కోసం ఈ మహాసభ వేదిక అవుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల యు ఎస్ ఎఫ్ ఐ కళాశాల కన్వీనర్ జంపాల రమ్య, రాధిక,రజిత,సురేష్,రవి,వెంకటేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# టేకుర్తి గ్రామంలో కానరాని సిసి రోడ్లు







**గత పాలకుల సమయంలో కూడా కనపడని సిసి రోడ్డు.**

(జమ్మికుంట జోర్దర్ విలేఖరి)

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలం "టేకుర్తి" గ్రామంలో సిసి రోడ్లకు మోక్షం లభించడం లేదని గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు, ఓటర్లు మొరపెట్టుకుంటున్నారు. "టేకుర్తి" గ్రామంలోని ఐదవ, ఆరవ వార్డు సమీపంలో గల పోచమ్మ టెంపుల్ నుండి ట్రాన్స్ ఫార్మర్ వరకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండుకుపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. టేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, స్పెషల్ ఆఫీసర్ దివ్య మేడం, ఇల్లందకుంట మండలం ఎంపిఓ, ఎంపీడీవో, తహసీల్దార్, జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఒ) తక్షణమే స్పందించి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

టేకుర్తి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన కాలంలో నిర్వహించిన సభలు , తీర్మానాలు, క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు,ఓటర్లు తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.

# పేట శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా నాసా కిట్స్ పంపిణీ

సూర్యాపేట నవంబర్ 30 జోర్ధార్ ప్రతినిధి:





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక విద్యానగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నాస విద్యార్థులకు సూర్యాపేట జిల్లా డిఎస్పి చే నాసా కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి డిఎస్పి రవి మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు సృజనాత్మకతో కూడిన ఆలోచన విధానం అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విభిన్న ఆలోచనలతో ప్రాజెక్టులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా డీజీఎం సుధాకర్, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజ్, జోనల్ కోఆర్డినేటర్ నాగేందర్, డీన్ నాగమల్లేశ్వరరావు, ఐపీఎల్ ఇన్చార్జి నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముధోల్ లో తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలని నినాదాలు చేశారు. విద్యారంగ అభివృద్ధిలో తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వం తమకు కనీసం ఉద్యోగ భద్రత వేతనాలు అందించడం లేదన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు

(నిర్మల్ జోర్ధార్ ప్రతినిధి)



ఇటీవల నూతనంగా ఏకగ్రీవం గా ఎన్నికైన నిర్మల్ జిల్లా టిజిఓ కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు మరింత కృషి చేయాలని తెలిపారు. టిజిఓ సంఘ భవన స్థలం కేటాయింపునకు సంఘం నేతలు కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిజిఓ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిజి రెడ్డి, దాత్రిక రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,శంకర్,రవి కుమార్,శ్రీనివాస్ గౌడ్, వినోద్ కుమార్ రాజమల్లు,గోదావరి,రాణి,,కరుణశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్లో కాకతీయుల కాలంనాటి జ్ఞాపకాలు



వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ గ్రామ దేవత(బొడ్రాయి)నుండి దబ్బీర్ పేటకు వెళ్లే ప్రధాన రహదారిలో గిరిజన సైనిక్ స్కూల్ ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి జ్ఞాపకాలు ఆదరణకు నోచుకోని పరిస్థితిలో ఉన్నాయి. కాకతీయులు నిర్మించిన కోట శిధిలావస్థకు చేరింది. కాకతీయులు నిర్మించిన గుడి రాళ్లు క్రిందపడి ఉన్నాయి. గుడి ప్రాంతాలు తుమ్మచెట్లతో దర్శనమిస్తున్నాయి. గుడిని ఆనుకొని చెరువు ఉంది. కాకతీయుల కాలం నాటి గుడి పరిసర ప్రాంతంలో దాదాపు 80నుండి 100ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంటుంది. మధ్యలో మట్టి మరియు రాళ్లతో నిర్మించిన కట్ట ఉంటుంది. ఈ మట్టి కట్ట ఒకవైపు విశాలమైన ఆటస్థలంగా మరొకవై రాతిగుడి ఆనుకుని ఉన్న ప్రాంతంలో తుమ్మచెట్లు ఇటీవల కాలంలో కొన్ని తవ్వకాల వల్ల చిన్న నీటికుంట ఏర్పడింది. ఈ ప్రాంతంలో గ్రామానికి చెందిన పశువుల మందలు విశ్రాంతి తీసుకుంటున్నాయి. పశువుల ఎరువులు దర్శనమిస్తున్నాయి. చెరువుకట్ట కాకుండా విశాలమైన ప్రాంతంలో నిర్మించిన కట్టను తొలగిస్తే 100ఎకరాల విశాలమైన విస్తీర్ణంతో జిల్లాలోనే అతి పెద్ద స్టేడియం ఏర్పాటు చేయడానికి కావలసిన స్థలం ఉంది. గుడి చుట్టు ప్రక్కల చెట్లను తొలగించి శుభ్రం చేసినట్లయితే గిరిజన సైనిక్ స్కూల్ విద్యార్థులకు విశాలమైన అన్ని రకాలైన ఆటలు ఆడడానికి వివిధ రకాలైన ఆటలు ఆడుకునే కోర్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవచ్చు. ఈప్రాంతంలో ఉన్న కాకతీయుల కాలం నాటి శిధిలావస్థకు చేరిన గుడి రాళ్లను తిరిగి నిర్మిస్తే ఈగుడికి పూర్వవైభవం వస్తుంది. సైనిక్ పాఠశాల ప్రాంగణంలో విద్యా సంస్థల బిల్డింగ్ సైనిక్ పాఠశాల సిబ్బంది నివాస సముదాయమైన క్వార్టర్స్ మధ్యలో కూడా కాకతీయుల కాలం నాటి కట్టడాలు దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనా ఈ ప్రాంత అధికారులు, ప్రజాప్రతినిధులు కాకతీయుల కాలం నాటి అశోక్ నగర్ ఉన్న కట్టడాలు నిర్మాణాలు పూర్వ వైభవం రావడం కోసం వృధాగా ఉన్న కాకతీయుల కాలం నాటి గుడి పరిసర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలం వినియోగంలోకి తేవాలని నిధులు కేటాయించాలని గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



- ఈదునూరి మహేష్
ఎంసిజె(జర్నలిజం)
సీనియర్ జర్నలిస్ట్
వరంగల్
సెల్: 9949134467

# నేటి ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయండి.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజాన్లకు నిరసనగా శనివారం చేపట్టిన ( ప్రభుత్వ పాఠశాలల) బందును విజయవంతం చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ల కు నిరసనగా ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, ఏ ఐ ఎస్ ఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంధు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో అదేవిధంగా గురుకులాలలో, సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు అనేకం జరుగుతున్నాయనీ, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించడం లేదని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనీ, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో చదువుతున్న విద్యార్థిని శైలజ





చనిపోవడం, మంచిర్యాల జిల్లాలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం, రాష్ట్రంలో అనేక చోట్ల ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా విద్యాశాఖ ముఖ్యమంత్రి, వద్ద ఉంది కనుక సమీక్ష నిర్వహించి ఈ ఫుడ్ పాయిజన్లకు తావు ఇవ్వకుండా, విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని, విద్యాశాఖకు మంత్రిని కేటాయించక సంవత్సరం గడుస్తుందని వెంటనే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాల నీ, వీటన్నింటికీ నిరసనగా చేపడుతున్న బందులో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు, దాగం శ్రీకాంత్, రవి, గణేష్, పాల్గొన్నారు

# అంతర్గాం మండలం గోలివాడ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం...**

**రామగుండం జోర్దార్ ప్రతినిధి :**

నవంబర్ 29:రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం గోలివడ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని, సన్నడ్లకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులు భరోసాగా ఉంటున్నామని, దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు



బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనల మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం చేయండి.

**ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో వరుస ఘటనలపై ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ**

**సూర్యాపేట నవంబర్ 30 జోర్ధార్ ప్రతినిధి:**



ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి పి డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే వామపక్ష విద్యార్థి సంఘాలు, రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష చేయాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరారు. రాష్ట్రంలో వరుస ఘటనలు జరిగిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని నారయణ పేట జిల్లాలో ఘటన జరిగిన వెంటనే డిఇఓ ను సస్పెండ్ చేసి వనపర్తి డింఓగా నియమించారని కఠిన చర్యలు తీసుకోలేదు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదు. తక్షణమే నిధులు పెంచి ఇవ్వాలి. సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆసిసి ద్వారా నాసిరకం నరుకులు సరఫరా చేస్తున్నారు. జిసిసి పై విచారణ జరిపించాలని కోరుతున్నాము. అలాగే సరుకులు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న ఆసిసి మేనేజర్స్ పై చర్యలు తీసుకోవాలి. పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదు. డైలీవేజ్ వర్కర్లు ను ప్రభుత్వం వారి జీతాలు కూడా విడుదల చేయాలని కోరుతున్నాము. రాష్ట్రంలో ఆర్.ఓ. ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయి. వాటిని రిపేర్లు చేయాలని కోరుతున్నాము నాసిరకం భోజనం, సిబ్బంది లేకపోవడంతో తీవ్ర,ఇబ్బందులుఎదుర్కోంటున్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరుతున్నాము. నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ బంద్ విద్యార్థులు జయప్రదం చేయాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, శ్రీకాంత్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

మండల కేంద్రమైన ముధోల్ బస్టాండ్ లో ప్రయాణికులకు సౌకర్యాలను కల్పించాలని శుక్రవారం ముధోల్ గ్రామస్తులు డిపో మేనేజర్ హరిప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముధోల్ లో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని, సమయానికి అనుగుణంగా బస్సులను వచ్చేవిధంగా చూడాలన్నారు. అదేవిధంగా బైంసా- బాసర రహదారి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల వద్ద రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని డిఎంను కోరారు.



స్పందించిన డి ఎం త్వరలో బస్టాండ్ పరిశీలిస్తానన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జంబుల సాయిప్రసాద్, శ్రీనివాస్ చారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు దేవరెడ్డి, సుధాకర్, తదితరులున్నారు

# ఆహార భద్రత కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి

**బాసర మండల విద్యాధికారి జి. మైసాజీ**

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

ఆహార భద్రత కమిటీలు సమర్థవంతంగా చేయాలని బాసర మండల విద్యాధికారి గడ్పాలె మైసాజి పేర్కొన్నారు. శుక్రవారం బాసర మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన ఆహార భద్రత కమిటీల ఏర్పాటుపై ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీల ఏర్పాటులో పోషకులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పాఠశాల అభివృద్ధికి పాఠశాల స్థాయి కమిటీలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కమిటీ ఏర్పాటులో పురుష





పోషకులతో పాటు మహిళలకు ప్రాధాన్యత కల్పించేలా చూడాలన్నాయారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల సిబ్బంది స్వాతి గడ్పాలె, సిసిఓ మహేష్ బంగారు, సిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘంలో రైతు పండుగ

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం రైతులు స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు పండుగను మండల కేంద్రమైన ముధోల్ లోని సహకార సంఘంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ సీఈఓ సాయరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రైతు పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సాంకేతిక





పరిజ్ఞానాన్ని అందించడం అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని అచ్యుత, ఏసిఈఓ నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, పిఏసిఎస్ కార్యాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సుఖ దుఖాల కారకాలు

భౌతికత – ఆధ్యాత్మికత

విషయ భోగాల పట్ల అనుబంధం సకల దుఖాలకు మూలం.

బోధ కథ

ఒక పిసినారి ధనవంతుడు తన ఇంటిని అమ్మడానికి చెప్పాడు . అత్యధిక ధర చెప్పడం వలన అది కొనడానికి ఎవరూ ము0దుకు రాలేదు.

కట్ చేస్తే

తన వ్యాపారం పనిమీద వారం రోజుల కొరకు పట్టణం వెళ్ళి తిరిగి వచ్చే సమయానికి ఆ ఇల్లు అగ్నికి ఆహుతి ఔతు0ది.

అది చూసిన వ్యాపారి హతాశుడయ్యాడు. ఇంతలో మొదటి కొడుకు వచ్చి చెప్పాడు .
ఆ ఇల్లు అత్యధిక ధరకు అమ్మేశాను అని.

హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాడు ఆ వ్యాపారి.

తన రె0డో కొడుకు వచ్చి చెప్పాడు
ఆ కొన్నవాడు కేవలం అడ్వాన్స్ మాత్రమే ఇచ్చాడు అని .
అంతే ఆ వ్యాపారికి మూర్ఛ వచ్చినంత పనై0ది.

ఇంతలో మూడో కొడుకు వచ్చి అన్నాడు.

ఇల్లు కొన్నవాడు విక్రయ ఒప్పందం అయి0ది కాబట్టి కాలి పోవడానికి మన ప్రమేయం లేదు కాబట్టి మిగతా డబ్బు కూడా ఇచ్చేస్తానన్నాడని.

వ్యాపారికి మళ్ళీ సంతోషం కలిగి0ది.

ఇలా ఇల్లు తనదనుకొన్నప్పుడు దుఖం పరాయి వాళ్ళదని అనుకొన్నప్పుడు సంతోషం కలిగాయి.

బందాలు అనుబందాలు ( %ఘ్టుఎిష్త్ర–ఎవత్ం% ) ఎలా దుఖ కారకాలో పై కథ తెలియజేస్తు0ది.

వైరాగ్య భావనలు( %ఎమ్ఘుఎిష్త్రుఎవత్ం) %సంతోషకారకాలు.

బోధ కథ

ఒక పిసినారి వ్యాపారి ఆధ్యాత్మిక ప్రసంగాలు వినడానికి ఒక ఆశ్రమానికి వెళ్ళేవాడు.

ఆ గురువుగారికి ఎవరు ఏమి ఇచ్చినా మిగతా భక్తులకు పంచేవాడు . ఆ వ్యాపారి గురువు గారిని అడిగాడు . మీ కొరకు ఏమీ ఉంచుకోరు ఎందుకు అని.

ఆ సంగతి తర్వాత చెపుతాను గాని నీవు ఇంకొక్క వారం మాత్రమే బతుకుతావు . ఆ సంగతి ము0దు చూడు అని అన్నాడు గురువు గారు.

వె0టనే ఆ వ్యాపారి వెళ్ళి తన ఆస్తి పాస్తులు తన సంతానానికి పంచేసి పుణ్య గతులు లభి0చాలని వారం రోజులూ దానాలు చేస్తున్నాడు . చివరి రోజున గురువు గారు వచ్చి అన్నాడు . నీ మరణ వార్త అబద్ధం . నీవు వారం రోజులకే మరణిస్తావని తెలిస్తేనే అన్ని అందరికి పంచేశావు. మరి నేను మరణిస్తాననే విషయం నాకు ము0దే తెలుసు . అందుకే నా కొరకు ఏమీ ఉంచుకోను . ఇదే లోగా నీవు నన్ను డిగిన ప్రశ్నకు నా జవాబు అని ముగి0చాడు గురువు గారు .

ఆధ్యాత్మిక బాల్యం ను0డే అలవరచు కోవాలి.

అధిక విషయ వా0ఛ కలిగిన ఒక వ్యాపారి తన వృద్ధాప్యం లో అనారోగ్యంతో మంచాన పడ్డాడు . వినికిడి పోయి0ది. కళ్ళు మాత్రం కొద్దిగా కనబడుతున్నాయు . చివరి దశలో ఉన్నాడని బ0ధువులందరూ తన మంచం చుట్టూ నిలబడి ఉన్నారు . ఆ ముసలాయన తల చుట్టూ తిప్పి చూసి అన్నాడు . అందరూ ఇక్కడే ఉన్నారు . దుకాణంలో ఎవరున్నారు . గిరాకి పోతది గదా అని అన్నాడు .

తులసీ నీళ్ళు పోయి0చుకునే సమయంలో కూడా ఇంత డబ్బు వ్యామోహం ఏమిటి.
అందరూ ఆశ్చర్య పోయి ఆయనకు పుణ్యగతులు ప్రాప్తం కావాలంటే కనీసం చనిపోయే సమయంలో నైనా" నారాయణా" అని అనిపి0చాలని నార పీచును తెచ్చి చూపిస్తూ ఇది ఏమిటి అని సైగలతో అడిగారు.

ఆ ముసలాయన దాన్ని చూస్తూ పీచు పీచు అంటూ చచ్చిపోయాడు.

నారపీచు ఇంటే అందులో నార ఉ0ది . కనీసం నార అంటే నారాయణ అన్నట్లవు0దని ఆశపడి భంగపడ్డారు బందువులు .

ఎప్పుడూ గుడి దేవుడు అంటే తెలియని వాడికి నార పదం ఎలా వస్తది .

అందుకే ఆధ్యాత్మికత చిన్ననాటి ను0డే అలవరచుకోవాలి

**డా. శ్రీనివాసరెడ్డి.**

## "తెలుగు సాహిత్యం ని సుసంపన్నం చేసిన సాహితి వేత్త, నవయుగ చక్రవర్తి గురజాడ అప్పారావు

**(నవంబరు 30 న వర్ధంతి సందర్భంగా)**

తన రచనల ద్వార వాడుక భాష వ్యాప్తికి,సమాజ సంస్కరణకి కృషి చేసిన గురజాడ అభ్యుదయ కవితా పితామహుడిగా కీర్తి గడించారు.తెలుగు జాతికి అడుగు జాడ.తెలుగు భాష కి వెలుగు గురజాడ."దేశమును ప్రేమించుమన్న ,మంచి అన్నది పెంచుమన్నా,వొట్టి మాటలు కట్టి పెట్టవొయి, గట్టి మేలు తల పెట్టవొయి,పాడి పంటలు పొంగి పొరలె దారిలో నువ్వుపాటు పడవొయి,తిండి కలిగితే కండ కలదోయి,కండ కలవాడె మనిసోయి.ఇలాంటి ఎన్నో రచనలు చేసి తెలుగు సాహిత్య రంగంలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న సాహితీ కారుడు, ధృవతార, గురజాడ అప్పారావు.వీరు1862 సెప్టెంబర్ 21 న జన్మించారు. విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం రాయవరం గ్రామములో వెంకట రామదాసు,కవుసల్య ద%శీ%పతులకు వీరు జన్మించాడు. గొప్ప రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు.అతనుకు స్య మలరావు అనే తమ్ముడు ఉన్నాడు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పనిచేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువుకున్నారు. తర్వాత, వారి తండ్రి కాలం చెయ్యటంతో, విజయనగరానికి వచ్చారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొనసాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ సి. చంద్రశేఖర శాస్త్రి ఇతనును చేరదీసి ఉండడానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం. ఆర్. హై స్కూలులో టీచరుగా చేరారు. విజయనగరంలో బి.ఏ చదువుతున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనుకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణస్నేహితులు. ప్రతి ఏటా గురజాడ జన్మదిన వేడుకను రాయవరం ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మ ని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం – ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు. 1887లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ జన్మించింది. 1890లో కుమారుడు వెంకట రామదాసు, 1902లో రెండవ కుమార్తె పులిగెడ్డ కొండయ్యమ్మ జన్మించింది.అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయనగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పారావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా వ్రాయగలరని అతడన్నాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా అతనిని ఇదే త్రోవలో ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు.1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం చేసినప్పుడు, రీవా మహారాణి, అప్పల కొండమాంబ గారికి వ్యక్తిగత కార్యదర్శిగా అప్పారావు నియమితు దయ్యారు. 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరారు. 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కు పదవినీ, 1887లో కళాశాలలో అధ్యాపక పదవినీ నిర్వహించారు. 1886లో రాజా వారి ఆస్థానంలో చేరారు. 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యత్వం లభించింది.గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు . ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యాశుల్కము, వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యాశుల్కము తొలి కూర్పును మహారాజా ఆనందగజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు.1892లో గురజాడ వారి కన్యాశుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది అని చెప్పవచ్చు. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్యకర్తలను వెదకసాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురుపల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో ప్రకాశిక అన్న పత్రికను మొదలుపెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. అప్పారావు దీన్ని మహారాజా ఆనంద గజపతికి అంకితం ఇచ్చారు. 1909 ఆరోగ్యం కుదుట పడడానికి నీలగిరి కొండల్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కన్యాశుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వవిద్యాలయం బోర్డు అఫ్ స్టడీ లో నియమించబడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సా వి ా త్య వ రి ష త్ ు ప్రారంభించారు.1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటినుండి అనారోగ్యంతో బాధపడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వవిద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించారు.20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయి.పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గుర్తింపు పొందింది.వీరిని ప్రతీ కవి,రచయిత స్పూర్తి గా తీసుకుని రచనలు చేయాలి.వీరి జీవిత చరిత్ర ని అధ్యయనం చేయాలి.వీరి వర్ధంతి ని జరుపుకుందాం.వీరిని స్మరించుకుందాం.



**"కామిడి సతీష్ రెడ్డీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా "**
**(నవంబరు 30 న ప్రముఖ సాహితీవేత్త,రచయిత, గురజాడ అప్పారావు వర్ధంతి దర్భంగా )**
**9848445134..**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

## రైతు పండుగను విజయవంతం చేయండి

**ఇల్లందకుంట మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ**

**(ఇల్లంతకుంట జోర్దార్ విలేఖరి)**

మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ వేడుక వ్యవసాయ శాఖ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశము మరియు ఉత్సవాల ప్రత్యక్ష ప్రసారం పగలు 2.00 గంటల నుండి ఇల్లంతకుంట మండల రైతుల కోసం ఇల్లంతకుంట రైతు వేదిక లో ఏర్పాటు చేసామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లంతకుంట మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

**(ముత్తారం జోర్దార్ విలేకరి)**

ఓపెన్ స్కూల్ డైరెక్ట్ గా కాలేజీకి వెళ్లలేని వారు ) అడ్మిషన్ తేదీ.12-12-24 వరకు జరుగుతున్నా యి అవసరం, ఆసక్తి ఉన్నవారు 9491367513, 9866267927 లను సంప్రదించగలరు

కే మహిపాల్ రెడ్డి
సహ కోఆర్డినేటర్,
ఇ ఓదెలు
కోఆర్డినేటర్
%గ్లానూ% అడవి శ్రీరాంపూర్,
ముత్తారం మండల్,
పెద్దపల్లి జిల్లా

## ఉద్యమ గొంతుక

రెక్కల చప్పుడంటే
పూర్వమైన రాగాలాపన
అస్తిత్వపు పోరాటానికి ప్రతీక..!

కాంతి కిరణాల వారధి
ఆలోచనల ఉషస్సుకు నాంది
జీవితపు తరంగాల విస్తరణకు పునాది..!

ఎదురు చూపుల దుఃఖం
ఎడతెగని బతుకుల వ్యధలు
ఆరని అగ్ని జ్వాలల రవ్వలు..!

ఒక సామూహిక పిడికిలి
నిర్భయమైన చైతన్యానికి పిలుపు
నిర్బంధపు చెరసాలకు విముక్తి..!

అడవి గాలి స్పర్శ
ఉప్పొంగే ఉద్యమ గొంతుక
నిఖార్సైన కరచాలనం..!



**- గోపగాని రవీందర్**
**9440979882**

## రైతు పండుగను విజయవంతం చేయండి

**జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి**

**( జమ్మికుంట జోర్దార్ విలేఖరి)**

మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ వేడుక వ్యవసాయ శాఖ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశము మరియు ఉత్సవాల ప్రత్యక్ష ప్రసారం పగలు 2.00 గంటల నుండి ఇల్లంతకుంట మండల రైతుల కోసం జమ్మికుంట మండలం తనుగుల రైతు వేదిక లో ఏర్పాటు చేసామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు




## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**



హైదరాబాద్ లోని పేరెడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1 న జరిగే మాలల సింహ గర్జన సభను మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముధోల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు శంకర్ చెంద్రే కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం చేపట్టే ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులు తాలుక నాయకులు గంగాధర్ జాడే, గిరిధర్ జంగ్మే, రాజారం, మండల అధ్యక్షు. ఆంజనేయులు. గౌరవ అధ్యక్షులు దండే రమేష్, మండల కమిటీ సభ్యులు, రాజు, ఎర్రన్న, మధుకర్, శ్రీనివాస్, శంకర్ యూత్ సభ్యులు శ్రీధర్ ,ప్రవీణ్ ,రాజు, సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.